పంటలకు అపారనష్టం

- నష్టం అంచనాల తయారీలో అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి

ఇబ్రహీంపట్నం: కృష్ణానదికి పోటెత్తిన వరద, అధిక వర్షాలు మున్నేరు ఉగ్రరూపంతో మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పంటలు ముంపునకు గురయ్యాయి. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లోని పంటలు నీటిలో ఉన్నాయి. మండలంలో ఇప్పటికి సాగు చేసిన సుమారు ఏడు వేల ఎకరాల్లో సుమారు ఆరు వేల ఎకరాల వరకు వరద తాకిడికి గురికావడంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది. జూపూడి, ఇబ్రహీంపట్నం, మూలపాడు, త్రిలోచనాపురం, కొటికలపూడి, తుమ్మలపాలెం, ఈలప్రోలు, కొండపల్లి తదితర గ్రామాల్లో ఈ ఉదాది వరి, పత్తి, చెరుకు, పసుపు, మినుము, పెసర, మునగ, వివిధ రకాల పండ్ల తోటలు, కూరగాయ పంటలను రైతులు సాగుచేశారు.

పంట పొలాల్లో ఇసుక మేట

అకాల వర్షాలతో రైతుల ఆశలు నీరుగారి పోయాయి. గత ఆగస్టు 7న వచ్చిన వరద ప్రవాహంతో కొన్ని పైర్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు వచ్చిన వరదతో వారం రోజులుగా నీటి ముంపునకు గురికావడంతో


కొటికలపూడిలో పంట భూములపై వేసిన ఇసుకమేట

పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. కొటికలపూడి గ్రామంలో పంటలపై ఇసుక మేటలు వేశాయి. లంక పొలాల్లో సాగుచేసిన మినుము, మునగ, పసుపు తోటల్లో నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతోంది. 20 రోజుల కిందట మూలపాడులో సాగుచేసిన క్యాలీఫ్లవర్, దోస, సొర, మినుము వంటి పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. రెండు రోజుల కిందట మండలంలో పర్యటించిన ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె.శ్రీనివాసులు పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని స్పష్టం చేయడంతో పరిహారం వస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారంతో పాటు మరలా పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని రైతులు కోరుతున్నారు.


మూలపాడులో వరద ముంపుతో దెబ్బతిన్న బెండ చేను


త్రిలోచనాపురంలో వరద నీటి ప్రభావంతో వడలిపోయిన వరి పైరు


కొటికలపూడిలో నీటి ప్రభావంతో కుళ్లిపోతున్న పత్తి చేను

16 ఎకరాల పంట పూర్తిగా దెబ్బతింది



పది ఎకరాల్లో వరి, నాలుగు ఎకరాల్లో మినుము, రెండెకరాల్లో పత్తి పంటలు సాగు చేశా. వరి పైరులో వరద నీటితో ఇసుక మేటలు వేశాయి. ఇప్పటికి పెట్టిన పెట్టుబడి సుమారు రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. నాతోపాటు అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిలాయి.

– రెంటపల్లి నాగరాజు, రైతు, సర్పంచి, కొటికలపూడి

పంటలతో పాటు ఎరువులను కోల్పోయా



చినలంక గ్రామంలో చెరకు, మినుము పంటలు సాగు చేశా. పంటలు ఏపుగా పెరగడంతో యూరియా, కాంప్లెక్స్ ఎరువులను రూ.50 వేలతో కొనుగోలు చేశా. చెరకు పంటకు ఎరువులు వేద్దామని అనుకుంటున్న తరుణంలో వరద వచ్చింది. కట్టుబట్టలతో పాడి గేదెలు తోలుకుని కుటుంబంతో సహాయక శిబిరానికి చేరా. పంటలతో పాటు ఎరువులు సైతం కోల్పోయా. ప్రభుత్వం ఆదుకోవాలి.

– నడకుదిటి మల్లికార్జునరావు, చినలంక

క్లుప్తంగా

పంటల నష్టం సక్రమంగా లెక్కించాలి

గంపలగూడెం: భారీ వర్షాలు, వరదలకు మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటల నష్టాన్ని రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా లెక్కించాలని వ్యవసాయాధికారి బి. సాయిశ్రీ అన్నారు. గంపలగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పంట నష్టం లెక్కింపుపై వీఆర్వో, వీఏఏ, వీహెచ్ఏలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాలకు 33 శాతానికి పైగా పంట నష్టం వాటిల్లిన పైర్లను మాత్రమే నమోదు చేయాలని, ఒక రైతు పేరిట ఐదు ఎకరాల విస్తీర్ణం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. పంట నష్టం జాబితాలను ఈనెల 10వ తేదీ నాటికి ఉన్నతాధికారులకు పంపాల్సి ఉందన్నారు. తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీఓ చెన్నయ్య, ఈఓపీఆర్డీ ఆర్మ్‌స్ట్రాంగ్ పాల్గొన్నారు.

పశు దాణా పంపిణీ

ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి, ఈలప్రోలు, తుమ్మలపాలెం గ్రామాల్లో 250 మంది పశుపోషకులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దాణా పంపిణీ చేశారు. కృష్ణానది, బుడమేరు వరద ముంపు గ్రామాల్లో పొలాలు ముంపునకు గురికావడంతో పశువుల కోసం ప్రభుత్వం దాణా పంపిణీ చేస్తోందని పశువైద్యాధికారులు తెలిపారు. గుంటుపల్లి సర్పంచి భుక్యా కవిత, పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్యులు కృష్ణమూర్తి, స్వాతి, పూర్ణిమ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వావిలాలలో రైతు అదృశ్యం


వెంకటరావు (ఫైల్)

తిరువూరు: వావిలాల గ్రామానికి చెందిన కోట వెంకటరావు (50) గత నెల 31వ తేదీ నుంచి కనిపించడం లేదని తిరువూరు పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై గత నెల 31న రాత్రి 9.30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిన వెంకటరావు ఇంతవరకు ఇంటికి రాలేదు. అతని ద్విచక్ర వాహనం చింతలపాడు గుర్రపు వాగులో గురువారం చేపల వలకు చిక్కింది. వెంకటరావు ఆచూకీ తెలియాల్సి ఉంది. వెంకటరావు భార్య గతంలో మృతి చెందగా, ఇరువురు కుమార్తెలకు వివాహమైంది. తల్లిదండ్రులతో కలిసి వావిలాలలో నివసిస్తున్న వెంకటరావు వ్యవసాయ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

విజయవాడ తరలిన ఎండీయూ వాహనాలు



తిరువూరు: వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీకి తిరువూరు, ఎ.కొండూరు మండలాల్లోని ఎండీయూ వాహనాలను గురువారం విజయవాడ తరలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వాహనాలను విజయవాడ పంపినట్లు పీడీఎస్ డెప్యూటీ తహసీల్దార్ శ్వేత తెలిపారు. 20 వాహనాలను వరద సహాయక చర్యల నిమిత్తం పంపామని ఆమె చెప్పారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గంపలగూడెం: మహిళలు, కిషోరబాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ అన్నారు. గంపలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. రక్తహీనతకు గురికాకుండా గర్భిణులు, బాలింతలు ఆహారం విషయంలో అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్ల సూచనలను పాటించాలన్నారు. ఐసీడీఎస్ గంపలగూడెం సూపర్‌వైజర్ మునిలక్ష్మి, కార్యకర్తలు కస్తూరి, స్రవంతి, హసీనా బేగం, జ్యోతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

నూజివీడు: మండలంలోని కొత్తరావిచర్లలో సర్పంచి కాపా శ్రీనివాసరావు సారథ్యంలో కృష్ణాష్టమి వేడుకలు గురువారంతో ముగిశాయి. త్రైత సిద్ధాంత ప్రబోధానంద సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. చివరి రోజున శ్రీకృష్ణుడి ప్రతిమను గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక రావిచర్ల కమిటీ అధ్యక్షుడు కృష్ణ, ప్రతినిధులు, ప్రశాంత్, శేఖర్, సాయి, మమత, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మైలవరం: విష జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చంద్రాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. స్థానిక వీవీఆర్ జూనియర్ కళాశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

సహాయ చర్యల్లో 108 సిబ్బంది

చాట్రాయి: విజయవాడలో వరద బాధితులకు మండలంలోని 108 సిబ్బంది సహాయక చర్యలు అందిస్తున్నారు. వరదలో చిక్కుకున్న బాధితులకు ఆహారం, వైద్య సేవలు, మందులు అందజేస్తున్నారు. వరదలో చిక్కుకున్న గర్భిణులను, రోగులను ఆస్పత్రికి తరలిస్తున్నారు. సులోచనరావు, విష్ణు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్ వెంకటేష్ పాల్గొన్నారు.

చెరువు కట్ట పనుల పరిశీలన

ముసునూరు: నూజివీడు ఆర్డీఓ భవానీశంకరి ఆదేశాలతో చెక్కపల్లి పెద్ద చెరువు కట్ట బలోపేతానికి చర్యలు చేపట్టామని తహసీల్దార్ రాజకుమార్ అన్నారు. గురువారం ఆయన అధికారులతో కలిసి చెక్కపల్లి పెద్ద చెరువు కట్ట వద్ద పనులను, కళంగి ప్రవాహాన్ని పరిశీలించారు. శనివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు సూరేపల్లి, బాసవరప్పాడు వాగులు, వంకలు, చిన్నా చితకా వాగుల్లోని వరద నీరు పెద్ద చెరువులో చేరడంతో వరద ఉధృతి పెరిగి గండి పడే పరిస్థితి నెలకొందన్నారు. గ్రావెల్‌తో కట్టను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. సర్పంచ్ తదితరుల పాల్గొన్నారు.

తాత్కాలిక డ్రెయిన్ల తవ్వకానికి చర్యలు

తిరువూరు: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తిరువూరు పట్టణంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన వర్షంనీటి మళ్లింపునకు నగర పంచాయతీ చర్యలు చేపట్టింది. పలు నివాస ప్రాంతాల్లో, శివారు కాలనీల్లో వర్షంనీటితో పాటు మురుగునీరు నిలిచిపోయి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో కచ్చా డ్రెయిన్లు తవ్విస్తున్నారు. ఖాళీ స్థలాల్లో సైతం నిలిచిపోయిన వర్షం నీరు తొలగింపునకు స్థానికుల కోరిక మేరకు గురువారం 8, 12, 14 వార్డులలోని పలు వీధుల్లో జేసీబీతో డ్రెయిన్లు తవ్వి నీటిని ప్రధాన డ్రెయిన్లలోకి మళ్లించారు. లోతట్టు ప్రాంతాల్లోని నీటిని ఆయిల్ ఇంజిన్లతో తోడి డ్రెయినేజీలోకి పంపుతున్నారు.

14 ఇళ్లు పాక్షికంగా ధ్వంసం

గంపలగూడెం: భారీ వర్షాలకు మండలంలో 14 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ రాజకుమారి తెలిపారు. ఎనిమిది గ్రామాల పరిధిలోని ఈ గృహాలు వరదల కారణంగా దెబ్బతిన్నట్లు వీఆర్వోలు సర్వేలో తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఇళ్లు దెబ్బతింటే స్థానిక వీఆర్వోలకు సమాచారం అందజేయాలన్నారు.

ఎర్ర చెరువుకు గండ్లు

భయాందోళనలో ప్రజలు

మైలవరం: బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మైలవరం మండలం పొందుగల ఏరియాలోని ఎర్ర చెరువుకు గండ్లు పడ్డాయి. స్థానిక తారకరామా నగర్ కాలనీ వాసులు, చిన్నగూడెం వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఏసీపీ మురళీ మోహన్, సీఐ దాడి చంద్రశేఖర్, తహసీల్దార్ జి. బాలకృష్ణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి చెరువు వద్దకు చేరుకుని ముందుగా కళంగిని పగుల గొట్టి వరద నీటిని పూరగుట్ట వైపునకు మళ్లించారు. ఎర్ర చెరువుకు గండ్లు పడటంతో చెరువు కట్ట తెగకుండా అధికారులు కళంగిని పగులగొట్టారు. దీనితో వరద నీరు పూరగుట్ల వైపు మళ్లింది. దీంతో జి.కొండూరు మండలంలోని గుర్రాజుపాలెం, కుంటముక్కల, మైలవరం దేవుని చెరువు వాసులను అప్రమత్తం చేశారు. గణపవరం గ్రామంలోని చెరువుకు ఉధృతంగా వరద నీరు చేరడంతో గండి పడి ఆ వరద


ఎర్ర చెరువు కట్టను పరిశీలిస్తున్న ఏసీపీ మురళీమోహన్

తాకిడికి స్థానిక ప్రభుత్వ పాఠశాల గోడ కూలింది. తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నప్పటికీ అది ఫలించడం లేదని స్థానికులు తెలిపారు. గతంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో చెరువులు, కాలువలకు పూడిక తీయించారు. ప్రస్తుత ప్రభుత్వం అటువంటి చర్యలు చేపట్టకపోవడంతో భారీ నష్ట జరిగింది.

ముసునూరు గురుకులానికి ఉత్తమ విద్యాలయం అవార్డు

ముసునూరు: బాలికలను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న కృషికి ప్రభుత్వ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డు గ్రహీత, ముసునూరు బాలికల గురుకులం ప్రిన్సిపాల్ కొండాబత్తుల ప్రవీణ అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం అధ్యక్షతన నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చేతుల మీదుగా 2024 ఉత్తమ విద్యాలయ అవార్డును ఆమె అందుకున్నారు. 2023–24 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు 79 మంది బాలికలు హాజరు కాగా 77 మంది ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణితో ఇద్దరు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. తమ విద్యార్థుల్లో ఒకరు మండల ఫస్ట్ సాధించగా, ముగ్గురు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని వివరించారు. గురుకుల సిబ్బందిని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు, ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, ఎంపీడీఓ జి.రాణి, తహసీల్దార్ రాజ్‌కుమార్ అభినందించారు.


ఏలూరులో అవార్డు స్వీకరిస్తున్న గురుకుల ప్రిన్సిపాల్ కె.ప్రవీణ

భావి తరాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

తిరువూరు: భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తిరువూరు ఎమ్మెల్యే కె. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక వినాయక ఫంక్షన్ హాల్లో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను గౌరవించడం తల్లిదండ్రుల కర్తవ్యమన్నారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. తిరువూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు రాజేష్‌ఖన్నా, ముత్యప్రసాద్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ శాటిలైట్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.

ఘనంగా గురు పూజోత్సవం

నూజివీడు: పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌లో గురువారం గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. విజయనగరంలోని మహరాజా కళాశాలలో తెలుగు రీడర్‌గా పనిచేసి, రిటైర్ అయిన సూరి సీతారామయ్యను, త్రివిధ స్కూల్ ఉపాధ్యాయినులు దేవి, రజిత, ధనలక్ష్మిలను ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్ సన్మానించారు. సీతారామయ్య మాట్లాడుతూ దేశానికి రైతు, ఉపాధ్యాయుడు ఎంతో అవసరమని, రైతు దేశ ప్రజలకు అన్నం పెడుతుండగా, ఉపాధ్యాయుడు అన్నం ఎలా సంపాదించాలో నేర్పుతాడని వివరించారు. గొల్లపల్లి హైస్కూల్‌లో గురువారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

మైలవరం: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఎల్‌బీఆర్‌సీఈ కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డి అన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యలోనే కాకుండా వారికి క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి బెస్ట్ టీచర్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్‌రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డాక్టర్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- చాట్రాయి: మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- ఆగిరిపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మన హక్కులపై పోరాడు సాధించు ఉద్యమ నేత అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈదరలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సందిపాము శారద, మక్కెన వేణుగోపాల్‌ను సత్కరించారు. ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం అంకం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.


తిరువూరులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


తిరువూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం


ఈదరలో ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న సురేష్‌బాబు


మైలవరం ఎల్‌బీఆర్‌సీఈలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు

వరద బాధితులకు సహాయం

తిరువూరు: భారీ వర్షాలు, వరదలకు తిరువూరు పట్టణంలో నిరాశ్రయులైన కుటుంబాలకు పలువురు సహాయం అందించారు. సత్యసాయి సేవా సమితి తిరువూరు శాఖ ఆధ్వర్యంలో పాత తిరువూరులోని పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను కన్వీనర్ దామెర ప్రభాకరరావు ఆధ్వర్యంలో భక్తబృందం సభ్యులు గురువారం అందజేశారు. విజయవాడ నగరంలోని 500 కుటుంబాలకు కూడా సేవా సమితి తరపున బియ్యం, నిత్యావసర వస్తువులను పంపామని ప్రభాకరరావు తెలిపారు. తిరువూరు నియోజకవర్గ యాదవ సంఘం హైపవర్ కమిటీ అధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు యరదేశి రామారావు ఆధ్వర్యంలో 12వ వార్డులో పేదలకు బియ్యం పంపిణీ చేశారు.


తిరువూరులో బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

- కె.తాడేపల్లి(విజయవాడరూరల్): కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని సెయింట్ బెనెడిక్స్ హైస్కూల్లోని వరద బాధితులకు గురువారం ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడ వేదాద్రి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత



ఇబ్రహీంపట్నం: కిలేశపురంలో విధి నిర్వహణలో వరద ప్రవాహంలో గల్లంతై మృతి చెందిన లైన్‌మెన్ వజ్రాల కోటేశ్వరరావు (40) కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఇబ్రహీంపట్నంలో ఆయన నివాసం వద్ద రూ.32.25 లక్షల చెక్కును రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మృతుని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ లైన్‌మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. పిల్లలు డిగ్రీ వరకు చదివేందుకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.25 వేల చొప్పున మంజూరు చేస్తామన్నారు. ఈనెల 1న కిలేశపురం గ్రామానికి విద్యుత్ పునరుద్ధరించే పనుల్లో భాగంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బ్రేక్‌డౌన్ మరమ్మతులు చేస్తుండగా కోటేశ్వరరావు కాలుజారి వరద ప్రవాహంలో కొట్టుకుపోయాడు. ఈనెల 3న మృతదేహాన్ని వెలికితీశారు.

వరద పాలైన మొక్కజొన్న, ఎరువులు

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): కొటికలపూడి గ్రామంలోని ప్రేమధార పరస్పర సహకార సంఘం గోడౌన్ వరద నీటి ముంపునకు గురైంది. గోడౌన్‌లో రైతులు నిల్వ చేసుకున్న 450 మొక్కజొన్న విత్తన బస్తాలు, 350 వివిధ రకాల కాంప్లెక్స్ ఎరువుల బస్తాలు తడిచిపోయాయి. ఈ సొసైటీ జిల్లా ఉద్యాన శాఖ, నాబార్డ్ సహకారంతో రైతులు నిర్వహిస్తున్నారు. ఆసరాగా ఉంటుందని గోడౌన్‌లో నిల్వ ఉంచిన మొక్కజొన్న, ఎరువులు తడవడంతో సుమారు రూ. 12 లక్షల వరకు నష్టం వాటిల్లిందని సొసైటీ అధ్యక్షుడు చాట్రగడ్డ కోటయ్య తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

ఉత్సవాలు సజావుగా జరపాలి

తిరువూరు: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలను తగు జాగ్రత్తలు తీసుకుని నిర్వహించాలని తిరువూరు సీఐ గిరిబాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో జరపాలని కోరారు. ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే వారు ముందుగా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది



నూజివీడు: ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిదని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న కుటుంబాలకు నూజివీడులోని కొప్పుల వెలమపేటలో గురువారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎరువుల వ్యాపారులు రూ.లక్ష చెక్కును, అంగన్‌వాడీ సిబ్బంది రూ.50 వేలు, జనసేన నాయకుడు పి.నాగరాజు రూ.10 వేలు మంత్రికి అందజేశారు. నూజివీడులో 316 కుటుంబాలకు, ముసునూరులోని 24 కుటుంబాలకు, ఆగిరిపల్లిలోని ఆరు కుటుంబాలకు మొత్తం 346 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను అందిస్తున్నామన్నారు. నూజివీడు ఆర్డీఓ వై. భవానీ శంకరి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఆగిరిపల్లి: భారీ వర్షాలు, వరదలకు వాగులు, వంకల్లో ప్రవాహం పెరిగిందని, వీటిని దాటడానికి ప్రజలు ప్రయత్నించవద్దని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన కొమ్మురులోని పెద చెరువును సగ్గురు, నరసింగపాలెంలోని చెరువులను నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు వరదతో నీటితో ప్రవహిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో వాగులు, చెరువుల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని, ప్రజలు సహకరించాలని కోరారు.

పంట నష్టపరిహారం పంపిణీ చేయాలి

గంపలగూడెం: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు కోరారు. గంపలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను గురువారం ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. అధికారులు త్వరితగతిన సర్వే చేయాలని, కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, మండల సహాయ కార్యదర్శి గొర్రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు అపారనష్టం

- నష్టం అంచనాల తయారీలో అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి


కొటికలపూడిలో పంట భూములపై వేసిన ఇసుకమేట

ఇబ్రహీంపట్నం: కృష్ణానదికి పోటెత్తిన వరద, అధిక వర్షాలు మున్నేరు ఉగ్రరూపంతో మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పంటలు ముంపునకు గురయ్యాయి. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లోని పంటలు నీటిలో ఉన్నాయి. మండలంలో ఇప్పటికి సాగు చేసిన సుమారు ఏడు వేల ఎకరాల్లో సుమారు ఆరు వేల ఎకరాల వరకు వరద తాకిడికి గురికావడంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది. జూపూడి, ఇబ్రహీంపట్నం, మూలపాడు, త్రిలోచనాపురం, కొటికలపూడి, తుమ్మలపాలెం, ఈలప్రోలు, కొండపల్లి తదితర గ్రామాల్లో ఈ ఉడాది వరి, పత్తి, చెరుకు, పసుపు, మినుము, పెసర, మునగ, వివిధ రకాల పండ్ల తోటలు, కూరగాయ పంటలను రైతులు సాగుచేశారు.

పంట పొలాల్లో ఇసుక మేట

అకాల వర్షాలతో రైతుల ఆశలు నీరుగారి పోయాయి. గత ఆగస్టు 7న వచ్చిన వరద ప్రవాహంతో కొన్ని పైర్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు వచ్చిన వరదతో వారం రోజులుగా నీటి ముంపునకు గురికావడంతో పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. కొటికలపూడి గ్రామంలో పంటలపై ఇసుక మేటలు వేశాయి. లంక పొలాల్లో సాగుచేసిన మినుము, మునగ, పసుపు తోటల్లో నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతోంది. 20 రోజుల కిందట మూలపాడులో సాగుచేసిన క్యాలీఫ్లవర్, దోస, సొర, మినుమ వంటి పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. రెండు రోజుల కిందట మండలంలో పర్యటించిన ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె.శ్రీనివాసులు పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని స్పష్టం చేయడంతో పరిహారం వస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారంతో పాటు మరలా పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని రైతులు కోరుతున్నారు.


మూలపాడులో వరద ముంపుతో దెబ్బతిన్న బెండ చేను


త్రిలోచనాపురంలో వరద నీటి ప్రభావంతో వడలిపోయిన వరి పైరు


కొటికలపూడిలో నీటి ప్రభావంతో కుళ్లిపోతున్న పత్తి చేను

16 ఎకరాల పంట పూర్తిగా దెబ్బతింది



పది ఎకరాల్లో వరి, నాలుగు ఎకరాల్లో మినుము, రెండెకరాల్లో పత్తి పంటలు సాగు చేశా. వరి పైరులో వరద నీటితో ఇసుక మేటలు వేశాయి. ఇప్పటికి పెట్టిన పెట్టుబడి సుమారు రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. నాతోపాటు అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిలాయి.

– రెంటపల్లి నాగరాజు, రైతు, సర్పంచి, కొటికలపూడి

పంటలతో పాటు ఎరువులను కోల్పోయా



చినలంక గ్రామంలో చెరకు, మినుము పంటలు సాగు చేశా. పంటలు ఏపుగా పెరగడంతో యూరియా, కాంప్లెక్స్ ఎరువులను రూ.50 వేలతో కొనుగోలు చేశా. చెరకు పంటకు ఎరువులు వేద్దామని అనుకుంటున్న తరుణంలో వరద వచ్చింది. కట్టుబట్టలతో పాడి గేదెలు తోలుకుని కుటుంబంతో సహాయక శిబిరానికి చేరా. పంటలతో పాటు ఎరువులు సైతం కోల్పోయా. ప్రభుత్వం ఆదుకోవాలి.

– నడకుదిటి మల్లికార్జునరావు, చినలంక

క్లుప్తంగా

పంటల నష్టం సక్రమంగా లెక్కించాలి

గంపలగూడెం: భారీ వర్షాలు, వరదలకు మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటల నష్టాన్ని రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా లెక్కించాలని వ్యవసాయాధికారి బి. సాయిశ్రీ అన్నారు. గంపలగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పంట నష్టం లెక్కింపుపై వీఆర్వో, వీఏఏ, వీహెచ్ఏలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాలకు 33 శాతానికి పైగా పంట నష్టం వాటిల్లిన పైర్లను మాత్రమే నమోదు చేయాలని, ఒక రైతు పేరిట ఐదు ఎకరాల విస్తీర్ణం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. పంట నష్టం జాబితాలను ఈనెల 10వ తేదీ నాటికి ఉన్నతాధికారులకు పంపాల్సి ఉందన్నారు. తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీఓ చెన్నయ్య, ఈఓపీఆర్డీ ఆర్మ్‌స్ట్రాంగ్ పాల్గొన్నారు.

పశు దాణా పంపిణీ

ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి, ఈలప్రోలు, తుమ్మలపాలెం గ్రామాల్లో 250 మంది పశు పోషకులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దాణా పంపిణీ చేశారు. కృష్ణానది, బుడమేరు వరద ముంపు గ్రామాల్లో పొలాలు ముంపునకు గురికావడంతో పశువుల కోసం ప్రభుత్వం దాణా పంపిణీ చేస్తోందని పశువైద్యాధికారులు తెలిపారు. గుంటుపల్లి సర్పంచి భుక్యా కవిత, పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్యులు కృష్ణమూర్తి, స్వాతి, పూర్ణిమ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వావిలాలలో రైతు అదృశ్యం


వెంకటరావు (ఫైల్)

తిరువూరు: వావిలాల గ్రామానికి చెందిన కోట వెంకటరావు (50) గత నెల 31వ తేదీ నుంచి కనిపించడం లేదని తిరువూరు పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై గత నెల 31న రాత్రి 9.30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిన వెంకటరావు ఇంతవరకు ఇంటికి రాలేదు. అతని ద్విచక్ర వాహనం చింతలపాడు గుర్రపు వాగులో గురువారం చేపల వలకు చిక్కింది. వెంకటరావు ఆచూకీ తెలియాల్సి ఉంది. వెంకటరావు భార్య గతంలో మృతి చెందగా, ఇరువురు కుమార్తెలకు వివాహమైంది. తల్లిదండ్రులతో కలిసి వావిలాలలో నివసిస్తున్న వెంకటరావు వ్యవసాయ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

విజయవాడ తరలిన ఎండీయూ వాహనాలు



తిరువూరు: వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీకి తిరువూరు, ఎ.కొండూరు మండలాల్లోని ఎండీయూ వాహనాలను గురువారం విజయవాడ తరలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వాహనాలను విజయవాడ పంపినట్లు పీడీఎస్ డెప్యూటీ తహసీల్దార్ శ్వేత తెలిపారు. 20 వాహనాలను వరద సహాయక చర్యల నిమిత్తం పంపామని ఆమె చెప్పారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గంపలగూడెం: మహిళలు, కిషోరబాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ అన్నారు. గంపలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. రక్తహీనతకు గురికాకుండా గర్భిణులు, బాలింతలు ఆహారం విషయంలో అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్ల సూచనలను పాటించాలన్నారు. ఐసీడీఎస్ గంపలగూడెం సూపర్‌వైజర్ మునిలక్ష్మి, కార్యకర్తలు కస్తూరి, స్రవంతి, హసీనా బేగం, జ్యోతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

నూజివీడు: మండలంలోని కొత్తరావిచర్లలో సర్పంచి కాపా శ్రీనివాసరావు సారథ్యంలో కృష్ణాష్టమి వేడుకలు గురువారంతో ముగిశాయి. త్రైత సిద్ధాంత ప్రబోధానంద సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. చివరి రోజున శ్రీకృష్ణుడి ప్రతిమను గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక రావిచర్ల కమిటీ అధ్యక్షుడు కృష్ణ, ప్రతినిధులు, ప్రశాంత్, శేఖర్, సాయి, మమత, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మైలవరం: విష జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చంద్రాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. స్థానిక వీవీఆర్ జూనియర్ కళాశాలలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

సహాయ చర్యల్లో 108 సిబ్బంది

చాట్రాయి: విజయవాడలో వరద బాధితులకు మండలంలోని 108 సిబ్బంది సహాయక చర్యలు అందిస్తున్నారు. వరదలో చిక్కుకున్న బాధితులకు ఆహారం, వైద్య సేవలు, మందులు అందజేస్తున్నారు. వరదలో చిక్కుకున్న గర్భిణులను, రోగులను ఆస్పత్రికి తరలిస్తున్నారు. సులోచనరావు, విష్ణు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్ వెంకటేష్ పాల్గొన్నారు.

చెరువు కట్ట పనుల పరిశీలన

మునునూరు: నూజివీడు ఆర్డీఓ భవానీశంకరి ఆదేశాలతో చెక్కపల్లి పెద్ద చెరువు కట్ట బలోపేతానికి చర్యలు చేపట్టామని తహసీల్దార్ రాజకుమార్ అన్నారు. గురువారం ఆయన అధికారులతో కలిసి చెక్కపల్లి పెద్ద చెరువు కట్ట వద్ద పనులను, కళంగి ప్రవాహాన్ని పరిశీలించారు. శనివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు సూరేపల్లి, బాసవరప్పాడు వాగులు, వంకలు, చిన్నా చితకా వాగుల్లోని వరద నీరు పెద్ద చెరువులో చేరడంతో వరద ఉధృతి పెరిగి గండి పడే పరిస్థితి నెలకొందన్నారు. గ్రావెల్‌తో కట్టను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. సర్పంచ్ తదితరుల పాల్గొన్నారు.

తాత్కాలిక డ్రెయిన్ల తవ్వకానికి చర్యలు

తిరువూరు: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తిరువూరు పట్టణంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన వర్షంనీటి మళ్లింపునకు నగర పంచాయతీ చర్యలు చేపట్టింది. పలు నివాస ప్రాంతాల్లో, శివారు కాలనీల్లో వర్షంనీటితో పాటు మురుగునీరు నిలిచిపోయి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో కచ్చా డ్రెయిన్లు తవ్విస్తున్నారు. ఖాళీ స్థలాల్లో సైతం నిలిచిపోయిన వర్షం నీరు తొలగింపునకు స్థానికుల కోరిక మేరకు గురువారం 8, 12, 14 వార్డులలోని పలు వీధుల్లో జేసీబీతో డ్రెయిన్లు తవ్వి నీటిని ప్రధాన డ్రెయిన్లలోకి మళ్లించారు. లోతట్టు ప్రాంతాల్లోని నీటిని ఆయిల్ ఇంజిన్లతో తోడి డ్రెయినేజీలోకి పంపుతున్నారు.

14 ఇళ్లు పాక్షికంగా ధ్వంసం

గంపలగూడెం: భారీ వర్షాలకు మండలంలో 14 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ రాజకుమారి తెలిపారు. ఎనిమిది గ్రామాల పరిధిలోని ఈ గృహాలు వరదల కారణంగా దెబ్బతిన్నట్లు వీఆర్వోలు సర్వేలో తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఇళ్లు దెబ్బతింటే స్థానిక వీఆర్వోలకు సమాచారం అందజేయాలన్నారు.

ఎర్ర చెరువుకు గండ్లు

భయాందోళనలో ప్రజలు


ఎర్ర చెరువు కట్టను పరిశీలిస్తున్న ఏసీపీ మురళీమోహన్

మైలవరం: బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మైలవరం మండలం పొందుగల ఏరియాలోని ఎర్ర చెరువుకు గండ్లు పడ్డాయి. స్థానిక తారకరామా నగర్ కాలనీ వాసులు, చిన్నగూడెం వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఏసీపీ మురళీమోహన్, సీఐ దాడి చంద్రశేఖర్, తహసీల్దార్ జి. బాలకృష్ణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి చెరువు వద్దకు చేరుకుని ముందుగా కళంగిని పగుల గొట్టి వరద నీటిని పూరగుట్ట వైపునకు మళ్లించారు. ఎర్ర చెరువుకు గండ్లు పడటంతో చెరువు కట్ట తెగకుండా అధికారులు కళంగిని పగులగొట్టారు. దీనితో వరద నీరు పూరగుట్ట వైపు మళ్లింది. దీంతో జి.కొండూరు మండలంలోని గుర్రాజుపాలెం, కుంటముక్కల, మైలవరం దేవుని చెరువు వాసులను అప్రమత్తం చేశారు. గణపవరం గ్రామంలోని చెరువుకు ఉధృతంగా వరద నీరు చేరడంతో గండి పడి ఆ వరద తాకిడికి స్థానిక ప్రభుత్వ పాఠశాల గోడ కూలింది. తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నప్పటికీ అది ఫలించడం లేదని స్థానికులు తెలిపారు. గతంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో చెరువులు, కాలువలకు పూడిక తీయించారు. ప్రస్తుత ప్రభుత్వం అటువంటి చర్యలు చేపట్టకపోవడంతో భారీ నష్ట జరిగింది.

మునునూరు గురుకులానికి ఉత్తమ విద్యాలయం అవార్డు


ఏలూరులో అవార్డు స్వీకరిస్తున్న గురుకుల ప్రిన్సిపాల్ కె.ప్రవీణ

మునునూరు: బాలికలను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న కృషికి ప్రభుత్వ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డు గ్రహీత, మునునూరు బాలికల గురుకులం ప్రిన్సిపాల్ కొండాబత్తుల ప్రవీణ అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహాం అధ్యక్షతన నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చేతుల మీదుగా 2024 ఉత్తమ విద్యాలయ అవార్డును ఆమె అందుకున్నారు. 2023–24 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు 79 మంది బాలికలు హాజరు కాగా 77 మంది ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణితో ఇద్దరు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. తమ విద్యార్థుల్లో ఒకరు మండల ఫస్ట్ సాధించగా, ముగ్గురు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని వివరించారు. గురుకుల సిబ్బందిని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు, ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, ఎంపీడీఓ జి.రాణి, తహసీల్దార్ రాజ్‌కుమార్ అభినందించారు.

వరద బాధితులకు సహాయం


తిరువూరులో బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

తిరువూరు: భారీ వర్షాలు, వరదలకు తిరువూరు పట్టణంలో నిరాశ్రయులైన కుటుంబాలకు పలువురు సహాయం అందించారు. సత్యసాయి సేవా సమితి తిరువూరు శాఖ ఆధ్వర్యంలో పాత తిరువూరులోని పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను కన్వీనర్ దామెర ప్రభాకర రావు ఆధ్వర్యంలో భక్తబృందం సభ్యులు గురువారం అందజేశారు. విజయవాడ నగరంలోని 500 కుటుంబాలకు కూడా సేవా సమితి తరఫున బియ్యం, నిత్యావసర వస్తువులను పంపామని ప్రభాకరరావు తెలిపారు. తిరువూరు నియోజకవర్గ యాదవ సంఘం హైపవర్ కమిటీ అధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు యరదేశి రామారావు ఆధ్వర్యంలో 12వ వార్డులో పేదలకు బియ్యం పంపిణీ చేశారు.

- కె.తాడేపల్లి(విజయవాడరూరల్): కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని సెయింట్ బెనిడిక్స్ హైస్కూల్లోని వరద బాధితులకు గురువారం ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడ వేదాద్రి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత



ఇబ్రహీంపట్నం: కిలేశపురంలో విధి నిర్వహణలో వరద ప్రవాహంలో గల్లంతై మృతి చెందిన లైన్‌మెన్ వజ్రాల కోటేశ్వరరావు (40) కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఇబ్రహీంపట్నంలో ఆయన నివాసం వద్ద రూ.32.25 లక్షల చెక్కును రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మృతుని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ లైన్‌మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. పిల్లలు డిగ్రీ వరకు చదివేందుకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.25 వేల చొప్పున మంజూరు చేస్తామన్నారు. ఈనెల 1న కిలేశపురం గ్రామానికి విద్యుత్ పునరుద్ధరించే పనుల్లో భాగంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బ్రేక్‌డౌన్ మరమ్మతులు చేస్తుండగా కోటేశ్వరరావు కాలుజారి వరద ప్రవాహంలో కొట్టుకుపోయాడు. ఈనెల 3న మృతదేహాన్ని వెలికితీశారు.

వరద పాలైన మొక్కజొన్న, ఎరువులు

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): కొటికలపూడి గ్రామంలోని ప్రేమధార పరస్పర సహకార సంఘం గోడౌన్ వరద నీటి ముంపునకు గురైంది. గోడౌన్‌లో రైతులు నిల్వ చేసుకున్న 450 మొక్కజొన్న విత్తన బస్తాలు, 350 వివిధ రకాల కాంప్లెక్స్ ఎరువుల బస్తాలు తడిచిపోయాయి. ఈ సొసైటీ జిల్లా ఉద్యాన శాఖ, నాబార్డ్ సహకారంతో రైతులు నిర్వహిస్తున్నారు. ఆసరాగా ఉంటుందని గోడౌన్‌లో నిల్వ ఉంచిన మొక్కజొన్న, ఎరువులు తడవడంతో సుమారు రూ. 12 లక్షల వరకు నష్టం వాటిల్లిందని సొసైటీ అధ్యక్షుడు చాట్రగడ్డ కోటయ్య తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

ఉత్సవాలు సజావుగా జరపాలి

తిరువూరు: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలను తగు జాగ్రత్తలు తీసుకుని నిర్వహించాలని తిరువూరు సీఐ గిరిబాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో జరపాలని కోరారు. ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే వారు ముందుగా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు.

భావి తరాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే


తిరువూరులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


తిరువూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం


ఈదరలో ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న సురేష్‌బాబు


మైలవరం ఎల్‌బీఆర్‌సీఈలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు

తిరువూరు: భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తిరువూరు ఎమ్మెల్యే కె. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక వినాయక ఫంక్షన్ హాల్లో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను గౌరవించడం తల్లిదండ్రుల కర్తవ్యమన్నారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. తిరువూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు రాజేష్‌ఖన్నా, ముత్యప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ శాటిలైట్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.

ఘనంగా గురు పూజోత్సవం

నూజివీడు: పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌లో గురువారం గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. విజయనగరంలోని మహారాజా కళాశాలలో తెలుగు రీడర్‌గా పనిచేసి, రిటైర్ అయిన సూరి సీతారామయ్యను, త్రివిధ స్కూల్ ఉపాధ్యాయినులు దేవి, రజిత, ధనలక్ష్మిలను ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్ సన్మానించారు. సీతారామయ్య మాట్లాడుతూ దేశానికి రైతు, ఉపాధ్యాయుడు ఎంతో అవసరమని, రైతు దేశ ప్రజలకు అన్నం పెడుతుండగా, ఉపాధ్యాయుడు అన్నం ఎలా సంపాదించాలో నేర్పుతాడని వివరించారు. గొల్లపల్లి హైస్కూల్‌లో గురువారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

మైలవరం: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఎల్‌బీఆర్‌సీఈ కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డి అన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యలోనే కాకుండా వారికి క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి బెస్ట్ టీచర్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డాక్టర్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- చాట్రాయి: మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- ఆగిరిపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మన హక్కులపై పోరాడు సాధించు ఉద్యమ నేత అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈదరలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సందిపాము శారద, మక్కెన వేణుగోపాల్‌ను సత్కరించారు. ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం అంకం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది

మంత్రి కొలుసు పార్థసారథి


వరద బాధితులకు నిత్యావసరాలను అందజేస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు: ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిదని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న కుటుంబాలకు నూజివీడులోని కొప్పుల వెలమ పేటలో గురువారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎరువుల వ్యాపారులు రూ.లక్ష చెక్కును, అంగన్‌వాడీ సిబ్బంది రూ.50 వేలు, జనసేన నాయకుడు పి.నాగరాజు రూ.10 వేలు మంత్రికి అందజేశారు. నూజివీడులో 316 కుటుంబాలకు, మునునూరులోని 24 కుటుంబాలకు, ఆగిరిపల్లిలోని ఆరు కుటుంబాలకు మొత్తం 346 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను అందిస్తున్నామన్నారు. నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఆగిరిపల్లి: భారీ వర్షాలు, వరదలకు వాగులు, వంకల్లో ప్రవాహం పెరిగిందని, వీటిని దాటడానికి ప్రజలు ప్రయత్నించవద్దని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన కొమ్మురులోని పెద చెరువును సగ్గురు, నరసింగపాలెంలోని చెరువులను నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు వరదతో నీటితో ప్రవహిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో వాగులు, చెరువుల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని, ప్రజలు సహకరించాలని కోరారు.

పంట నష్టపరిహారం పంపిణీ చేయాలి

గంపలగూడెం: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు కోరారు. గంపలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను గురువారం ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. అధికారులు త్వరితగతిన సర్వే చేయాలని, కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, మండల సహాయ కార్యదర్శి గొర్రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు గణనాథులు సిద్ధం



తిరువూరు: వినాయక చవితి సందర్భంగా జరిగే నవరాత్రులలో పూజలందుకునేందుకు గణనాథుడి విగ్రహాలు సిద్ధమయ్యాయి. రాజస్థాన్ నుంచి వచ్చిన శిల్పులు తిరువూరులో విగ్రహాల తయారీలో రాత్రింబవళ్లు నిమగ్నమయ్యారు. విభిన్న ఆకృతుల్లో గణేశుడి విగ్రహాలను తయారుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. విగ్రహం పరిమాణాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు. నవరాత్రి పందిళ్లలో పూజించేందుకు తిరువూరు, ఎ.కొండూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల నుంచి ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఇక్కడి విగ్రహాల కొనుగోలుకు వస్తున్నారు. తిరువూరు బైపాస్‌రోడ్డు పప్పుల మిల్లు సెంటర్, రిలయన్స్ బంక్ సెంటర్, వినాయకుడి గుడి సెంటర్లలో ఈ విగ్రహాలను అమ్మకానికి పెట్టారు.